మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

మలిదశ ఉద్యమ దిక్సూచి

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటిచెప్పిన గొప్ప వ్యక్తి ప్రొ॥ జయశంకర్

కలెక్టరేట్‌లో ప్రొ॥ జయంతి వేడుకలు కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 06 ప్రభాతవార్త : ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ॥ జయశంకర్ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని వారి సేవలు మరువలేనివని అన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు. రాష్ట్ర ఏర్పాటులో ఆయన కృషి మరువలేనిదని, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆచార్య జయశంకర్ సేవలు నేటి తరానికి తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ పాత్ర తెలంగాణ యావత్తు సమాజం ఎల్లప్పుడు గుర్తుపెట్టుకుందని ఆయన తెలిపారు. జయశంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని పేర్కొన్నారు.

ప్రొ॥ జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, జిల్లా అధికారులు

జలదృశ్యం

- **కృష్ణా బేసిన్‌లో పోటెత్తుతున్న వరద**
- **ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి నిరంతరంగా నీటి విడుదల**
- **జూరాల నుంచి 33గేట్లు.. శ్రీశైలం 10గేట్ల ద్వారా దిగువకు..**
- **కొనసాగుతున్న విద్యుదుత్పత్తి**

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 6, ప్రభాతవార్త : కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నది. కర్ణాటక ఎగువన ప్రాంతంలో భారీ వర్షం కారణంగా జూరాల డ్యాంకు వరద ఉధృతంగా కొనసాగుతున్నది. మంగళవారం సాయంత్రం 6గంటలకు అందిన సమాచారం మేరకు జూరాలకు 2,52,000 క్యూసెక్కుల వరద చేరగా 33 గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 2,22,766 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 22వేల421 క్యూసెక్కులు దిగువకు వదిలారు.

జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 8.415టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జలవిద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. జూరాల నుంచి నెట్టెంపాడు 750క్యూసెక్కులు, సమాంతర కాలువకు 850 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్‌కు 315క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి 2,49,359 క్యూసెక్కులు అవట్‌ఫ్లో నమోదు అయింది.

నిండుకుండల్లా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు..

కర్ణాటకలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు జలకళను సంతరించుకున్నది. ఆల్మట్టి డ్యాంకు 3,02,660 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా 2,00,000 వేల క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది. ప్రాజెక్టు నీట్టిమట్టం 519.60మీటర్లు,123.081 టీఎంసీలు కాగా ప్రస్తుతం 517మీటర్లు, 86.335 టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది. నారాయణపూర్‌కు 2,00,000 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 25గేట్ల ద్వారా 194860 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నట్లు

- మిగతా2లో..

ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగునీరు..

నాణ్యత పరిశీలించి పి.హెచ్ విలువలను రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలి...!

పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 6 ప్రభాతవార్త : స్వచ్ఛమైన మిషన్ భగీరథ తాగునీరు హ్యాబిటేశన్ చివరి ఇంటి వరకు చేరే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం బుగ్గపల్లి తాండా వద్ద 75 యం.ఎల్.డి సామర్థ్యంతో నిర్మితమైన నీటి శుద్ధి కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి పరిశీలించారు. నీరు శుద్ధి చేస్తున్న పనితీరును పరిశీలించిన కలెక్టర్ నీటి క్లోరినేషన్ శాతం, పి.హెచ్ విలువలు పరిశీలించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు అవసరమైన తాగు నీరు ఎంత, మిషన్ భగీరథ ఎస్.ఈ ను అడిగి తెలుసుకున్నారు. ఒవర్ హెడ్ ట్యాంక్ నుండి ఊరి చివరి ఇంటి వరకు శుద్ధమైన జలం వెళ్ళాలని అక్కడ మీటర్ ద్వారా నీటి నాణ్యత పరిశీలించి వచ్చిన విలువలను రిజిస్టర్ లో నమోదు చేసేవిధంగా పంచాయతీ సెక్రటరీలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాలని, ఎక్కడైనా లీకేజి ఫిర్యాదు వస్తే వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. రోజుకు ఎంత నీరు వదలాలి అనేది నియంత్రించాలని సూచించారు. ట్రీట్మెంట్ ప్లాంట్ కు విచ్చేసిన పాఠశాల విద్యార్థులకు నీరు ఎలా శుద్ధి అవుతుందో ఇంజనీర్లు ప్రయోగాత్మకంగా చూపించారు. పచ్చదనంలో భాగంగా అనంతరం అక్కడే ఆవరణలో మొక్కలు నాటారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మిషన్ భగీరథ ఎస్.ఈ వెంకటరమణ, ఈ.ఈ మేఘారెడ్డి, డి.ఈ లు ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

మిషన్ భగీరథ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ఆచార్యుడు జయశంకర్ చూపిన

బాటలో నడవాలి : జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల ప్రతినిధి ఆగష్టు 6 ప్రభాతవార్త: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చూపిన బాట అందరికి ఆచరణీయమని ఆయన చూపిన బాటలో నడుముకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల ఆవరణంలోని

- మిగతా2లో..

నివాళులు అర్పిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

వాటర్ వార్..



తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద ఆందోళనకు దిగిన ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, నాయకులు

- **తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద ఉద్రిక్తత**
- **కాంగ్రెస్,బిఆర్ఎస్ నేతల మధ్య తుమ్మిళ్ల నీళ్ల పంచాయతీ**
- **అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అరెస్ట్**
- **ఆందోళనకు దిగిన ఇరువర్గాలు**

మహబూబ్‌నగర్ బ్యూరో,గద్వాల ఆగస్టు 6,ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా తుమ్మిళ్ల లిఫ్ట్ స్విచ్ ఆన్ కార్యక్రమంలో కాంగ్రెస్- బిఆర్ఎస్ పార్టీల మధ్య ఉద్రిక్తతకు దారి తీసింది. తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద మంగళవారం యుద్ధ వాతావరణం నెలకొన్నది. తుమ్మిళ్ల లిఫ్ట్ నుంచి నీటి విడుదల చేయడానికి అధికారులు స్థానిక ఎమ్మెల్యే విజయుడు ను ఆహ్వానించారు. అయితే ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ వచ్చే వరకు ఆగాలంటూ అధికారులు తెలుపడంతో తానేందుకు వేచి ఉండాలని అధికారుల ను నిలదీసీ మోటార్ల ద్వారా నీటిని విడుదల చేసేందుకు సిద్ధం అయ్యారు. మోటార్లను ఆన్ చేసి అనంతరం అటు నుంచి వెనుతిరిగారు. సుమారు 3గంటలైనా నీళ్లు రాకపోవడంతో ఆగ్రహించి సంపత్ కుమార్ ఉద్దేశపూర్వకంగానే మోటార్లను ఆఫ్ చేయించారంటూ ఎమ్మెల్యే ఆరోపించారు. ఇదిలా ఉండగా లిఫ్ట్ వద్దకు చేరుకున్న సంపత్‌కుమార్ తాను రాకుండా ఎందుకు మోటార్లను స్విచ్ ఆన్ చేశారంటూ అధికారులపై ఫైర్ అయ్యారు. ఈక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికారంలో ఉన్నది తమ ప్రభుత్వమని తుమ్మిళ్ల లిఫ్ట్ కోసం తాను ఎంతో కృషి చేసినట్లు అధికారులతో మండిపడ్డారు. ఇదిలా ఉండగా మోటార్లను ఆపివేశారంటూ ఎమ్మెల్యే డెలివరీ పాయింట్ వద్దకు చేరుకొని అక్కడే కార్యకర్తలతో బైఠాయించారు. ప్రొటోకాల్ ప్రకారం ఎవరు ఆన్ చేయాలంటూ అధికారులను ప్రశ్నించారు. ఆన్ చేసిన మోటార్లను ఎలా ఆఫ్ చేస్తారని అధికారులను నిలదీశారు. టెక్నికల్ సమస్య వల్ల మోటార్లు ఆఫ్ అయినట్లు అధికారులు చెబుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. నీళ్లను విడుదల చేసే వరకు వెనక్కి వెళ్లేది లేదని ఎమ్మెల్యే అక్కడే బైఠాయించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. అనంతరం శాంతినగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంపత్‌కుమార్ తీరుపై ఎమ్మెల్యేతోపాటు బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. రైతుల కోసం తాగునీటిని విడుదల చేస్తే కాంగ్రెస్ నాయకులు గేట్లు మూసివేయం దురదృష్టకరమన్నారు. విషయం తెలుసుకున్న సంపత్ కుమార్

- మిగతా2లో..

ఎమ్మెల్యే విజయుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం..

మొక్కల పెంపకంలో భాగస్వాములవుదాం

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి, ఎమ్మెల్యే జిఎంఆర్

చిన్నచింతకుంట, ఆగస్టు 06 ప్రభాతవార్త : పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బండర్‌పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కల పెంపకంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందన్నారు. పచ్చదనం పరిశుభ్రతపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పరిశుభ్రమైన త్రాగునీరు సరఫరా చేసేందుకు అధికారులు అంకితభావంతో పని చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పరిశుభ్రత పచ్చదనంపై అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసినప్పుడే సత్ఫలితాలు ఇస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న మౌలిక సమస్యలను గుర్తించి

మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే, కలెక్టర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాపాలన అందిస్తున్నామన్నారు. ఇటీవల మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని ఈ కళాశాలలో జూనియర్ లెక్చరర్ భర్తీ చేసేలా కలెక్టర్ కృషి చేయాలని కోరారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న జడ్పీ హైస్కూల్ నిర్మాణాన్ని పున: ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకొచ్చారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే రోగాలు దూరమవుతాయని జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి అన్నారు. నెలలో మూడుసార్లు తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి మంచినీరు సరఫరా చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. పరిసరాల చుట్టు నీటి నిల్వల కారణంగా దోమలు ఉత్పన్నమై రోగాల బారిన పడతారని ఎప్పటికప్పుడు నీటి నిల్వలు ఉంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. గ్రామస్థాయి అధికారులు మంచినీటి సరఫరాపై దృష్టి సారించి గ్రామస్తులకు స్వచ్ఛత నీరందించాలని, పరిశుభ్రతపై అవగాహన కల్పించడంలో అధికారులతో పాటు విద్యార్థుల పాత్ర ఉండాలని ఆమె కోరారు. మొక్కలు నాటడమే కాదు సంరక్షణ బాధ్యత కూడా గ్రామస్తులు తీసుకోవాలన్నారు. జూనియర్ కళాశాలలోని జూనియర్ లెక్చరర్ల భర్తీపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో ఉన్న నీటి ట్యాంకును ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యేతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, ఎపిఓ నవీన్‌కుమార్, ఏపిఎం విష్ణుచారి, ఎంపిఓ అనిల్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షులు నరెందర్‌రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఎన్. వెంకటేష్, మాజీ కో ఆప్షన్ మహమూద్, నాయకులు జానకిరామ్, డోకూర్ రాము, బత్తుల వెంకటేష్, మొగిలన్న, మహేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కన్నవారిపై ఖాకీ కర్కశత్వం..

- **కాళ్లు మొక్కి చెప్పినా..వింటలేదు..**
- **చదివించి సీఐ చేస్తే... ఆస్తి కోసం కొట్లాడుతుండు..**
- **తన కొడుకు నుంచి రక్షణ కల్పించాలని**

డీజీపీకి ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 6 ప్రభాతవార్త : కాయకష్టం చేసి చదివించి ప్రయోజకుడిని చేస్తే ఇప్పుడు కన్న కష్టం పెడుతున్నడు..పొలం తన పేర చేయాలని కొడుతుండు.. బెదిరిస్తుం డూ అంటూ ఓ తల్లి తన ఆవేదన మీడియాకు తెలిపింది. వివరాల్లోకి వెళ్తే.. వనపర్తి జిల్లా ఖిల్లాఘనపురం మండలం వెంకటాయింపల్లి గ్రామానికి చెందిన రఘునాథ్‌రెడ్డి, బొజ్జమ్మ దంపతుల పెద్ద కొడుకు నాగేశ్వర్ రెడ్డి, చిన్నకొడుకు యాదయ్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. పెద్ద కొడుకు నాగేశ్వర్ రెడ్డి రాచకొండ

- మిగతా3లో..

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ నాగేశ్వర్ రెడ్డి తల్లిదండ్రులు

మనిషి మనుగడకు మొక్కలవసరం..

- భవిష్యత్తు తరాలకు మంచి చేయాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

- ఎక్సైజ్-పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 06 ప్రభాతవార్త:భవిష్యత్తు తరాలకు మంచి చేయాలంటే మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం సాయంత్రం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ప్రాంగణంలో 75వ వన మహోత్సవంలో భాగంగా స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, అటవీ శాఖ అధికారి రోహిత్‌గోపిడితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా

- మిగతా2లో..

మొక్కలు నాటి నీరు పోస్తున్న మంత్రి, కలెక్టర్

తహసీల్దార్ కార్యాలయానికి తాళం

అరగంట పాటు నిరీక్షించిన సిబ్బంది

బయట నిల్చున్న ఉద్యోగులు (ఇన్‌సెట్లో) తహసీల్దార్ కార్యాలయానికి తాళం వేసి ఉంచిన దృశ్యం

బిజినేపల్లి,ఆగస్టు 06 ప్రభాతవార్త : బిజినపల్లి తహసీల్దార్ కార్యాలయానికి మంగళవారం తాళంవేసి ఉండడంతో అరగంట పాటు సిబ్బంది నిరీక్షించాల్సిన పరిస్థితి తలెత్తింది. రోజువారి లాగే తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న వాచ్‌మెన్ ఉదయం కార్యాలయ తాళాలు తీసి వెళ్లినట్లు తెలిపారు. సిబ్బంది కార్యాలయానికి వచ్చిన వేళ గుర్తు తెలియని వ్యక్తులు కార్యాలయానికి తాళం వేసిన విషయాన్ని

- మిగతా2లో..

పేదింటి ఆడపడుచులకు పెద్దన్న సీఎం రేవంత్ రెడ్డి..

కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

చెక్కులు పంపిణి చేస్తు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల,ఆగష్టు 6ప్రభాతవార్త:గద్వాల నియోజకవర్గ గట్టు మండల కేంద్రము మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో కళ్యాణి లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మంగలవారం పంపిణీ చేశారు .ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి గట్టు మండలం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు .గట్టు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 197 మందికి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ చేతుల మీదుగా చెక్కులను అందజేయడం జరిగినది పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. నన్ను గత ఎన్నికలలో ఆశీర్వదించి మరొక్కసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందడానికి అవకాశం కల్పించి ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు .ఎన్నికల తర్వాత కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కుల పంపిణీ మొట్ట మొదటిగా గట్టు మండలంలోని పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు .గతంలో గట్టు మండలం అక్షరాస్యతలో వెనుకబడిన ప్రాంతంగా పిలువబడేదన్నారు.నేను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి గట్టు మండల అభివృద్ధి కోసం కృషి చేయడం జరిగిందన్నారు .గట్టు మండలంలో అక్షరాస్యత పెంచే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు .ప్రస్తుతం గట్టు మండలంలో వివిధ ప్రభుత్వ రంగాలలో గట్టువిద్యార్థులు ఉద్యోగాలు సాధించారన్నారు.చాలాసంతోషంగా ఉన్నారు.ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా గట్టు మండలం రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచే విధంగా నా వంతు కృషి చేస్తామని తెలిపారు . గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు అధికారి పార్టీలోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేరడం జరిగిందన్నారు .భవిష్యత్తులో సీఎం సహకారంతో గతంలో గద్వాలను ఏ విధంగా అభివృద్ధి చేసుకున్నామో ,భవిష్యత్తులో కూడా అదేవిధంగా మరింత అభివృద్ధి చేసుకునే విధంగా నా వంతు సహాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు .

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు .ప్రతి ఒక్క పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు .ర్యాలంపాడు రిజర్వాయర్లు,గట్టు ఎత్తిపోతల పథకం 60 శాతం పనులు పూర్తి కావడం జరిగిందన్నారు .త్వరలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మిలిగిన 40 శాతం పనులు పూర్తి చేసుకునే విధంగా కృషి చేసి గట్టు మండల రేతాంగానికి చివరి ఆయకట్టు వరకు నీళ్లు అందించే విధంగా కృషి చేస్తామని అని పేర్కొన్నారు .

మహిళలు ఈ కళ్యాణలక్ష్మీ డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్ ,మాజీ ఎంపీపీ విజయ్ ,సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్,సింగిల్ విండో డైరెక్టర్ మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి,రామాంజనేయులు, బజారి,ఆనంద్ గౌడ్ , ఆలూరు రామయ్య శెట్టి ఆలీ రంగాస్వామి,జగదీశ్వర్‌రెడ్డి ,హనమంత్ రెడ్డి, మోహన్ గౌడ్ ,సురేష్ ,శ్రీనివాస్ రెడ్డి,కృష్ణ,ప్రవీణ్ ,సెడ్రిక్ చిన్న రాయుడు ,కృష్ణయ్య గౌడ్ ,గోవిందు ,సూర్య ప్రకాష్ గౌడ్ ,ఇమామ్ సాబ్ ,జయరాం రెడ్డి ,వీరేష్ ,రాముడు తదితరులు పాల్గొన్నారు .

శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు

చిన్నచింతకుంట, ఆగస్టు 06 ప్రభాతవార్త : పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలువబడుతూ, పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపును మంగళవారం నిర్వహించారు. శ్రీ కురుమన్న దర్శనానికి వచ్చిన భక్తులు కానుకల రూపేణా స్వామివారి హుండీలో వేసిన నగదును ఆలయ ఈఓ మహేశ్వర్‌రెడ్డి, దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్ సమక్షంలో లెక్కించగా రూ. 7,36,896 ఆదాయం రావడం జరిగిందని దేవస్థాన ఈఓ తెలిపారు. ఈ స్వామివారి హుండీ లెక్కింపులో అమరచింత పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం మహిళా భక్తులు పాల్గొన్నారు. మాజీ దేవస్థాన ఛైర్మన్ ప్రతాప్‌రెడ్డి, భక్తులు వెంకటేశ్వర్‌రెడ్డి, శంకర్, భాస్కరాచారితో పాటు అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

తహసిల్దార్‌ను సన్మానించిన టిఆర్ఎస్ పార్టీ నేతలు

కోయిల్‌కొండ, ఆగస్టు 06 ప్రభాతవార్త : మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గ్రామ తాజా, మాజీ సర్పంచ్ బి. కృష్ణ, మండల టిఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి మంగళవారం నూతన తహసిల్దార్‌ను కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజలందరికి అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని టిఆర్ఎస్ పార్టీ నేతలు మండల తహసిల్దార్‌కు సూచించారు. అభివృద్ధి పనులకు టిఆర్ఎస్ పార్టీ సహకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోరేపల్లి నారాయణగౌడ్, కె.రాజు, పి. లక్ష్మీనారాయణగౌడ్, గువ్వ కురుమయ్య, జి.శ్రీనివాసులు, ఎం.భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా భాస్కర్

ఉప్పునుంతల, ఆగస్టు 06 ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామానికి చెందిన మేడమోని భాస్కర్ (ముదిరాజు) ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ సమక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సోమవారం రాత్రి జరిగిన నియామకంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా భాస్కరును ఏకగ్రీవంగా మండల పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెల్టూరి రేణయ్య, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి శేఖర్, మాజీ అధ్యక్షులు మొగిలి మహేష్, మండల ఉపాధ్యక్షులు గుండెమోని శ్రీశైలం, తాడూరు శివ, ఎడ్లమధు, ప్రదీప్‌రెడ్డి, ప్రహ్లాద్, జనార్దన్, గణేష్, నాగిరెడ్డి, క్రాంతి వివిధ గ్రామాల నుంచి వచ్చిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్‌లో పచ్చదనం స్వచ్చదనం

ఉప్పునుంతల, ఆగస్టు 06 ప్రభాతవార్త : మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో పచ్చదనం స్వచ్చదనం కార్యక్రమాన్ని తహసిల్దార్ సునిత ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వచ్చదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెద్దాపూర్ గ్రామంలో ఇండ్ల మధ్య ఉన్న పిచ్చిమొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో అనారోగ్యం బారిన పడకుండా ఉండవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలలో అందరు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో **అంగన్‌వాడి కార్యకర్త కొత్త శ్రీలత, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.**

కొరటికల్‌లో.... స్వచ్చదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని కొరటికల్ గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు.గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు కిసాన్ మేళా మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమేష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉమాశంకర్, ఐకెపి సిసి జైహింద్, స్థానిక నాయకులు గోపిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కిసాన్‌సంఘ్ నూతన కమిటీ ఎన్నిక

ఉట్కూర్, ఆగస్టు 06 ప్రభాతవార్త : మండల కేంద్రంలో భారతీయ కిసాన్ సంఘ్ కార్యాలయంలో ఉట్కూర్ మండల కమిటి ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మండల అధ్యక్షునిగా అవుస లోనపల్లి ప్రవీణ్, మండల కార్యదర్శిగా మహెందర్, పులిమామిడి గ్రామ ఉపాధ్యక్షులు రామృష్ణారెడ్డి, నిడుగుర్తి సహ కార్యదర్శిగా రాజేందర్‌రెడ్డి, కొల్లూరు రెవెన్యూ ప్రముఖ భగవంతు, అవుస లోనిపల్లి పెద్దజట్రం కోశాధికారిగా ఆంజనేయులు, సేంద్రీయ ప్రముఖ చందు, పులిమామిడి చింతిమి ఆంజనేయులు, సుతారి రాము, కార్యాలయం ప్రముఖులు పుల్‌మామిడి గ్రామం గోప్రముఖ్ జంగం సునిల్‌కుమార్, ఐదు గ్రామాల నుండి కమిటి సభ్యులుగా ఎన్నుకున్నారు.

మహిళా డాక్టర్‌ను నియమించాలని కలెక్టర్‌కు వినతి

చిన్నచింతకుంట, ఆగస్టు 06 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా డాక్టర్‌ను నియమించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయికి వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం బండర్‌వల్లి గ్రామంలో స్వచ్చదనం పచ్చదనం కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు ఎస్. వెంకటేష్, గంజి బాలరాజ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా డాక్టర్ లేక మహిళా రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా డాక్టర్‌ను నియమించేలా కృషి చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. పక్కనే ఉన్న ఎమ్మెల్యే జిఎంఆర్ మహిళ డాక్టర్ లేక గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు ఎస్.శేఖర్, జయరాజ్, ఎస్.అశోక్, ప్రవీణ్, గౌస్, హబీబ్, గూడూరు శేఖర్, కురుమూర్తి, భరత్‌రెడ్డి, సురేష్ ఉన్నారు.

రెండవ రోజు ముమ్మరంగా స్వచ్చదనం పచ్చదనం

ఆత్మకూర్ ఆగష్టు 6 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్చదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆత్మకూరు మండలంలో ముమ్మరంగా కొనసాగింది మండలంలోని మూలమల్ల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని మురుగు కాలువను శుభ్రం చేస్తూ గ్రామానికి సరఫరా చేసి వాటర్ ట్యాంకును శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ ఆత్మకూరు మండల అధ్యక్షులు వినయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి స్వచ్చదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విధిగా జరపాలని రాబోయే భవిష్యత్ తరాలకు కాలుష్యెతర వాతావరణము అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామ ప్రజలతో పాటుగా అందరూ పరిశుభ్రతను పాటించి అంటు వ్యాధులను ధరించి దరిచేరనీయకుండా జాగ్రత్త పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టెక్నికల్ అధికారి నాగరాజు నాయకులు ప్రతాపరెడ్డి సహదేవుడు తదితరులతో పాటుగా పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

మొదటి ప్రయత్నంలో నే విజయం ...

కొత్తకోట ఆగష్టు 6 ప్రభాతవార్త:కొత్తకోట మండలం రామనంతపురం గ్రామానికి చెందిన జి.ప్రవళికరెడ్డి నీటిపారుదల శాఖ(ఇరిగేషన్) విభాగంలో ఆసిస్టేంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఏఈఈ) ఉద్యోగం సాధించారు. ఇటీవల వెల్లడించిన ఫలితాల్లో మెరుగైన మార్కులతో ఉద్యోగం పొందినట్లు పేర్కొన్నారు. మొదటి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించారు.తల్లితండ్రులు గోవర్ధన్‌రెడ్డి,సువర్ణ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఆమె హైదరాబాద్‌లో బిటెక్, ఎంటెక్ పూర్తి చేశారు.వ్యవసాయ నేపథ్యం కలిగి ఉన్నతోద్యోగం సాధించడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిదంగా కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ భూమిని అక్రమించుకున్న వారిపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి

అమరచింత ఆగష్టు 6 ప్రభాతవార్త : ప్రభుత్వ భూమిని అక్రమించుకున్న వారిపై అధికారులు వెంటనే విచారణ జరిపి కాలనీవాసులకు న్యాయం చేయాలని ఎస్సీ కాలనీకి చెందిన యువకులు అరుణ్ కుమార్ శ్యామ్ ఫిరోజ్ ప్రకారం సోమన్న డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఐదో వార్డు ఎస్సీ కాలనీలో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైన స్థలంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 1977 లో ప్రభుత్వ ఎస్సీ కాలనీ నిర్మాణానికి సర్వేనెంబర్ 506 ఇండ్ల నిర్మాణానికి 8 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఎస్సీ కాలనీ నిర్మాణం చేశారని వారు తెలిపారు. అలాగే మహిళల మరుగుదొడ్ల కోసం అలాగే ఇతర నిర్మాణాలకు ఒక ఎకరా భూమి ప్రభుత్వం కేటాయిస్తే పట్టణానికి చెందిన ఓ వ్యక్తి అక్రమ పద్ధతిలో ఎకరా మూడు గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని అక్రమ రిజిస్ట్రేషన్ చేసిన అధికారులపై చర్యలు తీసుకొని ఎస్సీ కాలనీ ప్రజలకు న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు. లేనిచో ఎస్సీ కాలనీ ప్రజలందరూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐదో వార్డు ఎస్సీ కాలనీకి సంబంధించిన యువకులు పాల్గొన్నారు.

వ్యర్థాల వేలంలో మున్సిపాలిటీకి లక్షల్లో ఆదాయం

సోమవారం జరిగిన

వేలంలో 29.30 లక్షలు పలికిన టెండర్..!

గత పాలకుల హయంలో 3 లక్షల రూపాయలు

వ్యర్థాల టెండర్ దక్కిన వ్యక్తికి

చికెన్ షాప్ ఓనర్లు సహకరించాలి

మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 6 ప్రభాతవార్త : వనపర్తి మున్సిపాలిటీలో చికెన్ వ్యర్థాల సేకరణ పై బహిరంగ వేలం నిర్వహించారు, వేలంలో 11 మంది పాల్గొనగా ఇద్దరు వ్యక్తులు టెండర్ దరఖాస్తు ఇవ్వకపోగా వారిని అను అర్హత ప్రకటించారు. మిగతా తొమ్మిది మంది సభ్యులు వేలంలో పాల్గొన్నారు. వేలంలో పోటాపోటిగా నిర్వహణ జరిగింది వేలాని సిల్మర్తి ఆంజనేయులు దక్కించుకున్నారు, సోమవారం నాడు జరిగిన బహిరంగ వేలంలో మున్సిపాలిటీకి గత పాలకుల కన్నా అత్యధికంగా లక్షలలో ఆదాయం వచ్చింది. చైర్మన్ పుట్టపాకల మహేష్ మాట్లాడుతూ...గత పాలకులు హయంలో వ్యర్థాల పై వచ్చే ఆదాయాన్ని గండి కొట్టారు, వారి స్వలాభం కొరకు వేలం నిర్వహణ జరగకుండా , ఒక వర్గానికి చెందిన వారికి కట్టబెట్టి కావలసినంత డబ్బులను దండుకున్నారు. మా హయంలో బహిరంగ వేలానికి టెండర్ వేయడం కొంత ఆలస్యాం కావడంతో కొందరు మాపై బురద చల్లుతూ మాట్లాడుతున్నారు. కొందరు వ్యక్తులు వచ్చి మాకు కావాలి అని అడిగారు, కానీ బహిరంగ వేలం నిర్వహిస్తాం మీకు ఎవరైనా కావాలనుకుంటే వేలంలో పాల్గొనాలని సూచించడం జరిగింది. మున్సిపల్ చైర్మన్ తిన్నాడు అని అబండాలు వేయడం ఎంత వరకు సబాబు అడుగుతున్నారు. మున్సిపల్ లో ఏం జరిగింది అడగకుండా ఎలా మాట్లాడుతారు గతంలో మూడు లక్షల రూపాయలకు అప్పజెప్పిన వేలాన్ని ఎవరైనా మాట్లాడారా అని అడుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతికి తావు లేకుండా మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే విధంగా వేలం నిర్వహించాం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మా నాయకుడు ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో అవినీతిని ప్రేరేపించకుండా అభివృద్ధికి బాటలు వేస్తాం రాబోయే రోజుల్లో జరిగే టెండర్లను అన్నిటిని బహిరంగ వేలం ద్వారా నిర్వహించి మున్సిపాలిటీకి ఆదాయం వచ్చే విధంగా కృషి చేస్తాం అని మాట్లాడారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ

మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ మాట్లాడుతూ చికెన్ వ్యర్థాలపై వేలం జరపడంలేదు అని కొందరు బూత్ అద్దంలో చూపిస్తూ మాట్లాడుతున్నారు. మీ హయంలో ఎప్పుడైనా బహిరంగ వేలం నిర్వహించారా దొడ్డి దారిన మళ్లించి మున్సిపాలిటీకి వచ్చే ఆదాయాన్ని తిన్నారు. మేము అవినీతి లేకుండా టెండర్లు నిర్వహించాం అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు బావనపల్లి వెంకటేష్, ఇభూతి నారాయణ, చీర్ల సత్యం సాగర్, నక్క రాములు, కాంగ్రెస్ నాయకులు ఎల్ఐసి కృష్ణ, శర్వాందా, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంక్‌ల పరిశుభ్రతను

పర్యవేక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు

అయిజ ఆగష్టు 6 ప్రభాతవార్త : పట్టణ పురపాలక సంఘం లో- స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మంగళవారం పట్టణ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ లక్ష్మిరెడ్డితో కలిసి మంచినీటి ట్యాంకుల పరిశుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వచ్ఛదనం - పచ్చదనం పనులకు సంబంధించి అధికారులకు కార్మికులకు పలు సూచనలు చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలను కూడా భాగస్వామ్యం చేసి శ్రమదానం చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం ,పచ్చదనం కార్యక్రమంలో భాగంగా దుర్గనగర్ 10 వ వార్డులో 1200 కిలో లీటర్ల ట్యాంక్ ను, 7 వ వార్డు గెస్ట్ హౌన్ దగ్గర గల 500 కే.మీ ట్యాంక్ ను, 6వ వార్డు తుపత్రాలలో 200 కే.మీ ట్యాంక్ ను, 5 వ వర్డు పర్డిపురం నందు గల 200 కే.మీ ట్యాంక్ ను శుభ్రం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పలు వార్డులలో శానిటేషన్ పనులు డ్రైనేజీ పూడిక తీయుట, రోడ్లు శుభ్రం చేయడం లాంటి పనులతో పాటు ప్రజలను భాగస్వామ్య ం చేస్తూ శ్రమదానం చేసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మన్న, జూనియర్ అసిస్టెంట్ విజయ్,శ్రీప్రకాష్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, జవాన్లు, సిబ్బంది, మహిళా సంఘాల ఆర్‌పి లు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గంధ భరితంగా ప్రయాణ ప్రాంగణం :ఎండి కుతుబ్

బస్టాండ్‌లో అపరిశుభ్రతను చూపుతున్న ఏఐవైఎఫ్ నాయకులు

ఆత్మకూర్ ఆగష్టు 6 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రయాణ ప్రాంగణం పరిసర ప్రాంతాలలో అధికారుల నిర్లక్ష్యంతో అపరిశుభ్రత తోడై ప్రయాణ ప్రాంగణం దుర్గంధ భరితంగా మారిందని తద్వారా ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి కుతుబ్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టినటువంటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరులోని ప్రధాన ప్రాంగాణాన్ని శుభ్రపరిచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రయాణ ప్రాంగణానికి చేరువలో ఆత్మకూరులోని ప్రభుత్వ శీలాసపత్రి అతి సమూహంలో ఉన్న నేపథ్యంలో ప్రయాణ ప్రాంగణం నుండి దుర్గంధం భరితమైన దుర్వాసన వెదజల్లడమే కాకుండా దోమలు క్రిమి కీటకాల వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రతినిత్యం పెద్ద ఎత్తున ఆత్మకూర్ బస్టాండ్‌కు ప్రజలు ప్రయాణాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో తక్షణమే మున్సిపల్ పాలకవర్గం దిష్టి సారించి బస్టాండ్ ప్రయాణ ప్రాంగణాన్ని శుభ్రపరిచే విధంగా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఆత్మకూరు మండల అధ్యక్షులు రవి నాయకులు ఇమ్రాన్ మహబూబ్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెబ్బేరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్చదనం - పచ్చదనం

పెబ్బేరు ఆగష్టు 6 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం రెండవ రోజు స్వచ్ఛదనం పచ్చదనం సందర్భంగా పలు కార్యక్రమాలను మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ పరిశీలించారు పట్టణానికి వచ్చే త్రాగునీటి ప్యూరిటీ ని పరికరం ద్వారా పరిశీలించి, పక్కనే ఉన్న మహాభూపాల సముద్రంలోని వాటర్ లెవెల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. 1వ వార్డు లోని ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్, మిని ట్యాంక్ లను శుభ్రం చేయించి తరచుగా ట్యాంక్ లను శుభ్రం చేయాలని, త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. జెడ్పిహెచ్ఎస్ స్కూల్ లో వన మహోత్సవం కార్యక్రమం సందర్భంగా ఉపద్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. ఉపద్యాయులు, విద్యార్థులు మొక్కలను తమ విధిగా భావించి కాపాడలన్నారు. అలాగే విద్యార్థులకు వడ్డించే మధ్యహన భోజనాన్ని పరిశీలించి భోజన నాణ్యతని పెంచాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.అదిశేషు, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మీరాజ్ అహ్మద్, పట్టణ 12వ వార్డ్ కౌన్సిలర్ మేకల సుమతీ ఎల్లయ్య, మేనేజర్ గణేష్ బాబు జూనియర్ అసిస్టేంట్ భూరన్, స్కూల్ హెడ్ మాస్టర్ విష్ణు వర్దన్, వార్డ్ ఆఫీసర్లు శిరీష, రాములమ్మ, రుక్మిణీ, బాలీశ్వమ్మ, ఉమావతి, సునీత, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, ఎఎన్ఎం లు, అంగన్వాడీలు, ఉపద్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆచార్యుడు జయశంకర్ చూపిన బాటలో నడవాలి:జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని పేర్కొన్నారు .ఆయన త్యాగాలను గుర్తించి ప్రభుత్వం ఆగష్టు 6న జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహిస్తోంది అని అన్నారు .అయన జీవితం ,వారి ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ కాంతమ్మ ఎ.ఓ వీరభద్రప్ప ఎస్పీ కార్పొరేషన్ ఈడి రమేష్ బాబు ,బిసి సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారి సరోజ,జిల్లా అధికారులు ,కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

తహసిల్దార్ కార్యాలయానికి తాళం

(మొదటి పేజీ తరువాయి)

తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్డీఓ కార్యాలయంలో పనుల నిమిత్తం వెళ్లిన తహసిల్దార్ విషయాన్ని పోలీసులకు తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం వద్దకు చేరిన పోలీసులు తాళం వేసిన విషయంపై అక్కడే ఉన్న రైతులు ఇతరులను అడిగి తాళం విషయంపై ఆరాతీసే ప్రయత్నం చేశారు. సమయం మించి పోతుండడంతో సిబ్బంది తాళాన్ని విరగ్గొట్టి విధులకు హాజరయ్యారు. భూ సమస్య పరిష్కారం కోసం ఆర్జీలు పెట్టుకున్నా అధికారులు స్పందించలేదంటూ తహసిల్దార్ కార్యాలయానికి తాళం వేసినట్లు పలువురు మాట్లాడుకోవడం కనిపించింది. కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా అధికారులు పట్టించుకోలేదు. దీంతో విసిగిపోయిన రైతులే తాళం వేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.

బదిలీ సన్మాన మహోత్సవం

పెబ్బేర్‌టౌన్ ఆగష్టు 6 ప్రభాతవార్త : ప్రాథమిక పాఠశాల (ఎంఆంసి) పెబ్బేరు నందు కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్నటు వంటి ఎల్ఎఫ్ ఎల్ హెచ్ఎం నారాయణ, లలితమ్మ, ఆశాజ్యోతి సాధారణ బదిలీ ల్లో భాగంగా ఈ పాఠశాల నుండి వెళ్లినందుకు బదిలీ సన్మాన మ హోత్స వాన్ని నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ పాఠ శాల అభివృద్ధి కోసం పనిచేసిన కాలంలో ఉపాధ్యాయుని ఉపాధ్యా యుల యొక్క సేవలను గుర్తు చేసుకుంటూ అభినందించడం జరి గింది. అంతేకాకుండా ఈ పాఠశాలకు బదిలీ పై నూతనంగా వచ్చేసిన సుమతికి, నర్సమ్మకు స్వాగతం తెలియ జేయటం జరిగింది. ఉమ్మడి మండలాల విద్యాశాఖధికారి జయ రాములు, పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ సుదర్శన్, నారాయ ణ, లలితమ్మ, ఆశాజ్యోతి, సుమతి, నరసమ్మ, దుర్గాప్రసాద్, గాయత్రీ, నాగలక్ష్మి, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

జలదృశ్యం

మొదటిపేజీ తరువాయి భాగం..

అధికారులు వెల్లడించారు. ప్రాజెక్టు నీటిమట్టం 492.25మీ. 33.313టీఎంసీలు కాగా ప్రస్తుతం 490.95మీటర్లు, 27.64టీఎంసీల నీట్టిమట్టం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

10గేట్లు..12అడుగులు..

శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద చేరుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మకు వరద పోటెత్తడంతో నిరంతరంగా సాగర్‌కు నీటివిడుదల కొనసాగుతున్నది. మంగళవారం సాయంత్రం 6గంటలకు జూరాల స్పిల్ వే ద్వారా 2,38,276క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 22,467క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 60,354క్యూసెక్కులు శ్రీశైలానికి వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు, 215.807టీఎంసీలు కాగా ప్రస్తుతం 883.20 అడుగులకు చేరగా 205.6627టీఎంసీలకు చేరింది. దీంతో ప్రాజెక్టు 10గేట్లను 12అడుగుల ఎత్తుకు తెరిచి దిగువకు నీటి విడుదల చేశారు. ఏపీ పవర్ హౌస్‌కు 22,406, తెలంగాణ పవర్‌హౌజ్‌కు 37,857క్యూసెక్కుల నీటి విడుదల చేయగా గేట్ల ద్వారా దిగువకు 3,11,790 క్యూసెక్కులు సాగర్‌కు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. కర్ణాటక ఎగువ ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాం పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తున్నది.

మనిషి మనుగడకు

మొక్కలవసరం..

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్కలు పెంచేందుకు అధికా ప్రాధాన్యతనిస్తుందని మంత్రి తెలిపారు. భావి తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఒక్కొ వ్యక్తి ఒక మొక్క నాటి సంరక్షించాలని, ప్రతి ఒక్కరు పది మందికి మొక్కలు నాటాలనే సంకల

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకై కృషి చేద్దాం

జిల్లాలో ప్రొ॥ జయశంకర్‌కు ఘన నివాళులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు06 ప్రభాతవార్త: పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనంలో ప్రొ॥ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో జయశంకర్ పాత్ర మరు వలేనిదని, ఆయన జీవితాంతము తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రవిందర్, బోధనేతర సిబ్బంది సూర్య, యూసఫ్‌ఖాన్, సంతోష్, బల్లిక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్:

జయంతి వేడుకలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ అని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ అన్నారు. జయంతి వేడుకలో మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని పద్మావతి కాలనీలోని జయశంకర్ సార్ విగ్రహానికి కమిషనర్ మహేశ్వర్‌రెడ్డితో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలితెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారని, సాధించుకున్న తెలంగాణలో ఆయన మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ విఠల్‌రెడ్డి, తిరుమల వెంకటేశ్, యాదయ్య, మేకల రాంనరేష్, రఘు, రాజు పాల్గొన్నారు.

జడ్చర్ల మున్సిపాలిటీలో: తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించి, తన జీవితాన్నే త్యాగం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా బాదేపల్లి జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో జయశంకర్ విగ్రహానికి బిసి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రకాష్ చారి, బిసి సేన నాయకులు బొల్లెమోని నిరంజన్, గొడుగు నరసింహులు, సురభి విజయ్‌కుమార్, లింగంపేట శేఖర్, వడ్లని శేఖర్ యాదవ్, ఎమ్మార్పీఎస్ నాయకులు భీంరాజ్, గోనెల రాధాకృష్ణ, సురభి, రాము, గోపాల్, యాదయ్య, రాములు, సురభి, ఆంజనేయులు, శివశంకర్, రాజు పాల్గొన్నారు.

కోయిల్‌కొండ, ఆగస్టు06 ప్రభాతవార్త: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ॥ జయశంకర్ జయంతి వేడుకలను మండల కేంద్రమైన కోయిల్‌కొండలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గ్రామ తాజా, మాజీ సర్పంచ్ బి.కృష్ణ హాజరై మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ఉన్న ప్రొ॥ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దోరేపల్లి నారాయణగౌడ్, కె.రాజు, సత్తయ్యచారి, రుద్రయ్యచారి, రాజుచారి, వెంకటేష్‌చారి, మోహన్ చారి, కిట్టుచారి, నాయకులు జి.శ్రీనివాసులు, గువ్వ కురుమయ్య, పి.లక్ష్మీనారాయణగౌడ్, శేఖర్, పులి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొ॥ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

తహసీల్దార్ కార్యాలయం వద్ద జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

రాజాపూర్, ఆగస్టు 06 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రొ॥జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల, ఆగస్టు06 ప్రభాతవార్త: ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సునిత మాట్లాడుతూ ప్రొ॥ జయశంకర్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భావిరాలకు ఆయన చూపిన ఉద్యమబాట స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ సునిత, ఉప తహసిల్దార్ సరస్వతి, కార్యాలయ సిబ్బంది ఈశ్వర్, రమణమ్మ, స్వప్న, సిరియాళ శ్రీను పాల్గొన్నారు.

మక్తల్, ఆగస్టు06 ప్రభాతవార్త : తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం మక్తల్ పట్టణంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం జయశంకర్ చేసిన పోరాటంమరువలేనిదని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ సలీం, నాయకులు కె.ఎల్లారెడ్డి, చిన్న హన్మంతు, నర్సింహారెడ్డి, శివారెడ్డి, జుట్ల సాగర్, గుడి గండ్ల అనిల్, బిహెచ్ రాజు పాల్గొన్నారు.

మక్తల్ టౌన్, ఆగస్టు 06 ప్రభాతవార్త: ప్రొ॥ జయశంకర్ జయంతి వేడుకలు మంగళవారం రేడియంట్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇటిక్యాల ఆగష్టు6 ప్రభాతవార్త: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో జయశంకర్ సార్ చిత్రపటానికి తహశీల్దార్ నరేందర్, సీనియర్‌అసిస్టెంట్ మనోహర్, ఆర్ఐబీఎం‌సెన్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు, మహిళాజూనియర్‌అసిస్టెంట్లు, పూలమాలలు వేసినివాళులర్పించారు. అంతేకాక మండల పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని సందర్భంగా ఆయన చిత్రపటానికి సూపర్ డెంట్‌జయరామయ్య, జూనియర్ అసిస్టెంట్లు రాజవర్ధన్ గౌడ్, భారతి సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మల్దకల్ ఆగష్టు 6 ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పూలమాలతో సత్కరించారు . ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ నరసింహులు మాట్లాడుతూ భాగంగా ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను లెక్కలతో సహా ప్రజలకు విద్యార్థులకు మేధావులకు అందరికీ వివరించి తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా నిలచిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అన్నారు .అదేవిధంగా మనందరం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నాము అంటే ఆయన అందరిని ఉద్యమంలో ఏకతాటి పైకి తీసుకొచ్చి ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడానికి ప్రతి ఒక్కరిని మెప్పించిన వ్యక్తి అన్నారు. చివరికి ఆయన తన యొక్క జీవితాన్ని పణంగా పెట్టి బ్రహ్మచారిగా ఉండి చివరి దశలో తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని చూడకుండానే అమరుడైన మేధావి అన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్రంలో ఏఆశయ సాధనకై కృషి చేశాడో ఆ ఆశయాలను నెరవేర్చే విధంగా మనమందరం కూడా కృషి చేయాలని కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం ఆఫీసర్లు రామాంజనేయులుగౌడ్, భాగ్యలక్ష్మిఅధ్యాపకులు గోవర్ధన్ శెట్టి, దేవసేనా రెడ్డి, శ్రీ నాథ్ జయరాం రవి ప్రకాష్ శెట్టిఇప్తికరహమ్మద్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తకోట ఆగష్టు6 ప్రభాతవార్త: కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కో ఆప్షన్ సభ్యులు మిషేక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రజా యుద్ధానౌక నాయకుడు గద్దర్ చిత్ర పటానికి పూలమాల వేసి మొదటి వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అదే విదంగా కొత్తకోట మండల ప్రజా పరిషత్ కార్యాలయం దగ్గర ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీజిల్లా కార్యదర్శిలు ఎన్‌జె బోయేజ్, పాపయ్య కృష్ణరెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు వేముల శ్రీనివాస్‌రెడ్డి, ఎక్స్ జెడ్పిటిసి పిజె బాబు, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, జె.సుభాష్, సాయిలు యాద వ్, లక్ష్మయ్య బాబాయ్, శివ రాములు, సాయిరెడ్డి, గోకరన్న, ముజీబ్, కెసుజ్ఞానం, సత్యన్న, వెంకటయ్య, ప్రసాదు, మహేష్, సురేష్, నవీన్ రెడ్డి, కర్ణ కుమార్, దేవరకద్ర జిఎంఆర్ సోషల్ మీడియా నవీన్ కుమార్ పాల్గొన్నారు.

అమరచింత ఆగష్టు6 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమ సృష్టికర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండులో ప్రొఫెసర్ జయశంకర్ 6 శతాబ్దాలుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప మహోన్నత వ్యక్తి అని టిఆర్ఎస్ నాయకులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమరచింత మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ, నాగభూషణంగౌడ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అక్కల నరసింహులు గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్ ,టిఆర్ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిన్న బాల్‌రాజ్, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జింక రవి, టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం నాయకులు డిసి పురుషోత్తం ,కో ఆప్షన్ సభ్యులు షాన్వాజ్ ఖాన్‌రవి, ఐదో వార్డ్ కౌన్సిలర్ బిఎస్‌రాజకుమార్, రాజేష్, తెలుగు రమేష్ ,గోపాల్ నబి కోరి శ్రీను తదితరుల పాల్గొన్నారు.

జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ప్రొ॥ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

పియులో నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్, అధ్యాపక బృందం

ప్రొ॥ జయశంకర్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

భూత్పూర్, ఆగష్టు6, ప్రభాతవార్త: తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ ఏర్పాటు కోసం అహర్నిశలు శ్రమించిన ప్రొఫేసర్ కొత్తపల్లి జయశంకర్ 90వ జయంతి సందర్భంగా మంగళవారం తెలం గాణ వాదులు, వివిధ పార్టీల నాయకులు, ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ప్రొ.జయశంకర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భూత్పూర్ పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ప్రొ.జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్, యునాని వైద్యుడు డాక్టర్ జహీరొద్దిన్, సీహెచ్ఓ అయూబ్‌ఖాన్, హెల్త్ అసిస్టెంట్స్ ప్రమోద్‌కుమార్, శ్రీనివాస్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని కొత్తమొల్గరలో వివిధ పార్టీల నాయకులు ప్రొ.జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

గద్వాల, ఆగష్టు 6, ప్రభాతవార్త: మాజీ జడ్పీటీసీ బాసు శ్యామాలా హన్మంతు నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో బాసు హన్మంతు నాయుడు నివాసంలో ప్రో జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. బాసు శ్యామాలా హన్మంతు నాయుడు మాట్లాడుతూ దశాబ్దాలుగా తెలంగాణే శ్వాసగా బతికిన జయశంకర్ జీవితం మనందరికి ఆదర్శమని, ఆయన కలలుగన్న తెలంగాణను నిర్మించు కోవటం మనందరి కర్తవ్యమని బాసు శ్యామలా హన్మంతు నాయుడు తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణను నిర్మించుకోవటమే ఆయనకు మచమిచ్చే ఘణమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనేష్ మారోజు, తిరుమలేష్, అబ్బూఆన్వర్, కావేష్, మాజ్, రవి, గోపి, రహ్మత్, ఆప్రిద్ ,మాబన్న, వీరేష్ పాల్గొన్నారు.

ప్రొ॥ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కొల్లాపూర్, ఆగస్టు 06 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను యావత్ ప్రపంచానికి చాటిచెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు ప్రొ॥ జయశంకర్ అని వారి సేవలు చిరస్మరణీయమని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంగళవారం తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని కొల్లాపూర్ క్యాంపు కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి మంత్రి జూపల్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణనే ఆశ, శ్వాసగా జీవించి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో పోరాడి మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధనకు ఆచార్య జయశంకర్ మార్గదర్శనంగా నిలిచారన్నారు. ఆచార్య జయశంకర్ మన మధ్య లేనప్పటికి అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వెల్లడించారు. ఆచార్యుని ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

లింగాల, ఆగస్టు 06 ప్రభాతవార్త : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ॥ జయశంకర్ అందించిన ఆశయాలను కొనసాగిద్దామని ఎంపిడిఓ ఆంజనేయులుఅన్నారు. మంగళవారం ప్రొ॥ జయశంకర్ 90వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోనిమండల ప్రజా పరిషత్‌కార్యాలయంలో ప్రొ॥ జయశంకర్ చిత్రపటానికిపూలమాల వేసిజయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెల్దండ, ఆగస్టు 06 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఎంపీడీఓ కార్యాలయంలో చిత్రపటానికి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి దేవసహాయం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా ప్రజా పాలన ధరఖాస్తుల సవరణ కేంద్రాన్ని జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి దేవసహాయం సందర్శించి సవరణలు లేకుండా ధరఖాస్తులన్ని పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలోమండల ప్రత్యేకాధికారి ఖాజానజీమ్ అలీ, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మణ్, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రేవంత్‌రెడ్డి, దేవేందర్‌గౌడ్‌తో పాటు కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

వాసవీమాత వార్షికోత్సవ బ్రహోత్సవాలు

◆ 9 నుండి వైభవంగా ప్రారంభం ◆ ఏర్పాట్లు పూర్తిచేసిన నిర్వహకులు
◆ సుభ్రపాత సేవతో ఉత్సవాలకు శ్రీకారం

దేవరకద్రలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం

దేవరకద్ర, ఆగస్టు06 ప్రభాతవార్త: దేవరకద్రలో కొలువుదీరిన ఆర్య వైశ్యుల ఆరాధ్యదైవమైన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి 8వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ఈ నెల9 నుండి అంగరంగా వైభవంగా ప్రారంభకానున్నాయి. ప్రతి ఏడాది అమ్మవారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు నిర్వహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ నెల 11న ఈ బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

సుభ్రపాత సేవతో ఉత్సవాలు ప్రారంభం : ఈ సందర్భంగా ఉత్సవాలలోని మొదటిరోజు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి సన్నిదిలో భహ్మముహూర్తంలో అమ్మవారి బ్రహ్మశ్రీ అలయ ప్రధాన అర్చకులు తరిమల హరిశంకరశర్మ అధ్వర్యంలో సుభ్రపాత సేవతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభంఅవుతాయి. అలాగే ఆదేరోజు గణపతి పూజా ధ్వజారోహణం, పుణ్యాహవచనం, నవగ్రహ మంటపారాధన, ప్రధాన దేవత అవహవనం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అలాగే ఈనెల 11న భుధవారం ఉత్సవాల చివరిరోజు అలయంలో ఉండే ఉపదేవతా మూర్తులకు అభిషేకం, నిత్యార్చన, అష్టోత్తర కలశారాధన, అష్టోత్తర ఘటాభిషేకం, పంచామృతాభిషేకం, పంచాభిషేకంతో మహామంగళహారతి తదితర పూజలను నిర్వహిస్తారు. అలాగే విశేష ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని రకరకాల పూలతో పాటు వివిధ బంగారు ఆభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరిస్తారు. కావున అమ్మవారి ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవస్థానం చైర్మెన్ కల్వకన్నయ్యశెట్టి, మహిళా సంఘ అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణిలు కోరారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

మక్తల్, ఆగస్టు 06 ప్రభాతవార్త: సమాజంలో విఘాతం కలిగించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని మక్తల్ ఎస్సై 2 ఆచారి అన్నారు. మంగళవారం మక్తల్ పట్టణంతో పాటు సమస్యాత్మక గ్రామమైన జక్లేర్‌లో మక్తల్ పోలీసులు, కేంద్ర బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. సమాజంలో శాంతి భద్రతలు పరిరక్షించడానికి పోలీసులు నిరంతరం కృషి చేస్తుంటారని, ప్రజల్లో మనోధైర్యం కల్పించడంతో పాటు గ్రామాలు, పట్టణాలలో ప్రశాంత వాతరణం నెలకొల్పేందుకు పోలీస్‌శాఖ నిత్యం కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలో ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే, సంఘటన స్థలానికి రాపిడ్ యాక్షన్ ఫోర్స్ చేరుకుని పరిస్థితులను చక్కదిద్దేందుకు ఏరియాపై అవగాహన కొరకు కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్ఎఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ వినోద్, ఆరెఎఎఫ్ సిఐలు రోషన్, రాజు, మక్తల్ పోలీసులు ఆర్ఎఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

బిజినేపల్లి, ఆగస్టు 06 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నేడునిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిద్దె రాములు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నిర్వహించి ఆయా గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు చెక్కులనుపంపిణీ చేయనున్నట్లువివరించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాల లబ్దిదారులను గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తీసుకురావాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

బిజినేపల్లి, ఆగస్టు06 ప్రభాతవార్త: ప్రజలంతా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, అప్పుడే స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం విజయవంతం అవుతుందని సహాయ పరిశోధన సంచాలకులు డా. టి.మల్లారెడ్డి అన్నారు. మంగళవారం కృషి విజ్ఞాన కేంద్రం ఆవరణలో మొక్కలు నాటి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పండ్ల మొక్కలు నాటారు. డా. మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఆరు మొక్కలను నాటి వాటి సంరక్షణ, పచ్చదనం ఉన్నప్పుడే విరివిగా వర్షాలు కురుస్తాయన్నారు. మండల ప్రత్యేక అధికారి రమాదేవి మాట్లాడుతూ ఐదురోజులపాటు పారిశుద్ధ్యం, వైద్య సేవలు, మంచినీటి ట్యాంకుల శుభ్రత, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం, మొక్కలు నాటడం, జ్వర నియంత్రణ చర్యలు తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేసిఇంటి పరిసరాల్లో నాటేలా చూడాలన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా శ్రమదానం కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవికె కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి, ఎంపిడిఓ కథలప్ప, శాస్త్రవేత్తలు రాజశేఖర్, ఆదిశంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తకోట ఆగష్టు 6 ప్రభాతవార్త : స్వచ్ఛదనం పచ్చదనంతో పరిశుభ్రత అవుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుకెసిని విశ్వేశ్వర్ అన్నారు. మంగళవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మున్సిపల్ కమిషనర్ సూర్య నారాయణ తో పాటు ఆయా వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ వార్డులలో గల త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించారు. మున్సిపాలిటీ కేంద్రంలో 12 త్రాగునీటి ట్యాంకు లు ఉండగా వాటర్ సిబ్బంది శుభ్రం చేసి ట్యాంకులలో త్రాగునీరు నింపి క్లోరినైజేషన్ చేశారు. ఇదిలా ఉండగా 15వ వార్డు ఎస్సీ కాలనీలో గల అంబేద్కర్‌విజ్ఞాన కేంద్రం పక్కనగల త్రాగునీటి ట్యాంకును శుభ్ర పరిచారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఖాజా మైనోద్దిన్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీధర్, వార్డు ఆఫీసర్లు, వాటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కన్నవారిపై ఖాకీ కర్కశత్వం..

(మొదటి పేజీ తరువాయి)

కమిషనరేట్‌మల్టీ జోన్ 2లో సీఐగా విధులు నిర్వహిస్తున్నాడు. యాదయ్య పోలీస్ కానిస్టేబుల్. రఘునాథ్‌రెడ్డికి 30ఎకరాల 23గుంటల పొలం ఉన్నది. పెద్దకొడుకు పేరుపై 15 ఎకరాలు, చిన్న కొడుకు పేరుపై 11 ఎకరాలు మిగతా భూమి కూతుళ్లకు ఇద్దామని అనుకున్నాడు. 15ఎకరాల భూమి తీసుకున్న పెద్ద కొడుకు సీఐ నాగేశ్వర్ రెడ్డి ఇంకో 5 ఎకరాలు కావాలని తల్లిదండ్రులను కొడుతూ నాలుగేండ్లుగా హింసిస్తున్నాడని మనస్తాపానికి గురై చిన్నకొడుకు ఆత్మహత్యాయత్నం కూడా చేసుకున్నాడు. ఇదిలా ఉండగా తనకు ఇద్దరు కొడుకులు ఉన్నారు. 20ఎకరాలకు చేయాలంటూ పెద్దకొడుకు నాగేశ్వర్‌రెడ్డి నిత్యం వేధిస్తున్నాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలో తన తమ్ముడి పొలం చదును చేయొద్దని, పొలం పనులకు ఎవరు రావొద్దని కేసులు పెడతానని గ్రామంతోపాటు చుట్టు పక్కల తండాల్లో ట్రాక్టర్ డ్రైవర్లను సైతం బెదిరించాడని ఆమె చెప్పారు. ఇంకా 5ఎకరాలు తనకు చేయాలని తమను హింసిస్తున్నాడని, తమ పెద్ద కొడుకు నాగేశ్వర్‌రెడ్డి నుండి తమకు ప్రాణహాని ఉందని, అతని నుండి రక్షణ కల్పించి, అతనిపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ చేర

విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

లింగాల బాలికల ఆశ్రమ పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న డిటిడిఓ ఫిరంగి

లింగాల,ఆగస్టు 06 ప్రభాతవార్త: హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులపై వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని డిటిడిఓ ఫిరంగి అన్నారు. మంగళ వారం గిరిజన బాలుర వసతి గృహాన్ని, బాలికల ఆశ్రమ పాఠ శాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల ఆశ్రమ పాఠశాల చుట్టు పక్కల పరిసరాలను పరిశీలిం చారు. ఆశ్రమ పాఠశాలలో ప్రార్థన లో పాల్గొని విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందు తున్న వసతి సౌకర్యాలు, భోజనం, విద్యాబోధన తదితర అంశాలపై ఉపాధ్యా యులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్లు చదువు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యా యులకు సూచించారు. బాలికల ఆశ్రమ పాఠశాల ఆవరణలో నీళ్లు నిల్వ ఉండ కుండా చర్యలు తీసుకోవాలని వార్డెన్‌కు సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని,వంటచేసే వారు ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని వార్డెన్ వెంట ఏజెన్సీకి సూచించారు. ఆయన వెంట ఏసీఎం తిరుపతయ్య, వార్డెన్లు బాలస్వామి, మంగమ్మ ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మక్తల్, ఆగస్టు 06 ప్రభాతవార్త: మక్తల్, మాగనూరు మండలాలకు చెందిన పలు వురు లబ్ధిదారులకు మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సుందర్‌కు రూ. 9 వేలు, నిచల్‌కు రూ. 10 వేలు, ఇంద్రసేనారెడ్డికి రూ.12 వేలు, సరాయి హన్మంతుకు రూ. 60 వేలు, రాంరెడ్డికి రూ.24 వేలు విలువగల చెక్కులను అందించి,వాటిని సద్వినియోగం చేసుకో వాలని కోరారు. కార్యక్రమంలో మక్తల్ మండల అధ్యక్షులు గణేష్, పట్టణ అధ్య క్షులు రవికుమార్, మాగనూరు మండల అధ్యక్షులు ఆనంద్‌గౌడ్ పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం సిపిఎం విరాళాల సేకరణ

చిన్నంబావి,ఆగస్టు 6 ప్రభాతవార్త : చిన్నంబావి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మట్టిదిబ్బలు కూలి ఆస్తి, ప్రాణనష్టం జరిగి నిరాశ్రయులైన కుటుంబాలకు బాసటగా సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ చేయడం జరిగింది. మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరు విరాళాలు ఇచ్చి బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల ఆంజనేయులు, సిపిఎం మండల మాజీ కార్యదర్శి కుమార్, మండల నాయకులు పుల్లన్న, ఆది పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమం

వనపర్తి టౌన్ ఆగష్టు 6 ప్రభాతవార్త: దోమ కాటు వల్ల వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధుల పట్ల అవగాహన కల్పించుటకు ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు మంగళవారం నాడు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ కార్యక్రమం అంబేద్కర్ చౌరస్తా నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యా ర్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు మలేరియా, డెంగ్యూ వ్యాధుల వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులు చాలా ఉత్సాహంగా స్లోగన్స్ ఇచ్చారు, ప్లకార్డ్స్ ప్రదర్శించారు స్కిట్టు నిర్వహించి ప్రజలను పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకో వాలని, దోమతెరలు, మస్కిటో కాయిల్స్ వాడాలని ఢిల్లీ వరల్డ్ స్కూల్ బృందం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ క్లస్టర్ స్థాయి క్రీడా సమ్మేళనం

బిజినపల్లి,ఆగస్టు 06 ప్రభాతవార్త : వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో తెలంగాణ క్లస్టర్ స్థాయి క్రీడల సమ్మేళనం ఈనెల 7,8 తేదీలలో నిర్వహించ నున్నట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్‌కుమార్ తెలిపారు. వాలీబాల్, బాస్కెట్‌బాల్, హ్యాండ్‌బాల్ తదితర క్రీడలలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నవోదయ విద్యాల యాల క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో వివిధ కేటగిరీలలో ఉత్తమ ప్రతిభావంతులైన క్రీడాకారులను రీజనల్ స్థాయికి ఎంపిక చేసి పంపనున్నట్లు వివరించారు. బుధవారం నాటి ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా, వైద్య శాఖాధికారులు హాజరవనున్నట్లు వివరించారు.

కరెంటు షాక్‌తో రైతు మృతి

కెటిదొడ్డి,ఆగస్టు 06 ప్రభాతవార్త: మండల పరిధిలో విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందాడు. మంగళవారం ఉదయం యర్సన్‌దొడ్డి గ్రామానికి చెందిన కురు వ బుడ్డన్న అలియాస్ నరసింహులు (59) అనే వ్యక్తి తన పొలంలో పని చేసు కుంటూ కరెంటు తీగను కర్రతో పైకి లేపుతుండగా ప్రమాదవశాత్తు తీగజారి తన చేయిపై పడి కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయాడని కుమారుడు కురువ శివకృష్ణ దరఖాస్తు ఇవ్వగా దరఖాస్తుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

నేడు ఎంవీఎస్ కళాశాలలో ఉద్యోగ మేళా..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు6, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం లోని క్రిస్టియన్ పల్లి వద్ద గల ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం నిర్వహించే ఉద్యోగ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతీ సూచించారు. ఎంవీఎస్,మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండే షన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే మేళాకు మహబూబ్‌నగర్‌తోపాటు ఇతర జిల్లాల విద్యార్థులు హాజరుకావొచ్చని పేర్కొన్నారు. 2019నుంచి 2024మధ్య డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని, మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమ టెన్త్, ఇంటర్, డిగ్రీ, సర్టిఫికెట్స్‌తోపాటు ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలుతీసుకురావాలని ప్లేస్‌మెంట్ అధికారి జిరంగసూర్యనారాయణ సూచిం చారు. మేళాలో టెక్ మహీంద్ర,ముత్తూట్ ఫైనాన్స్,స్పందన, టీం లీజ్ లాంటి కార్పొరేట్ కంపెనీలుఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయని, జీతం రూ.20వేల నుంచి రూ.25వేల వరకు ఉంటుందని తెలిపారు.

ప్రజానౌక గద్దర్‌కు ఘన నివాళి

వెల్దండ, ఆగస్టు 06 ప్రభాతవార్త: వెల్దండ మండల కే ంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా యుద్ధనౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని గద్దర్ చిత్రప టానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో గద్దర్ ఎనలేని పోరాటం చేశారని ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల ్‌నాయక్, పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, అలీ, పుల్లయ్య, హమీద్, శ్రీనివాస్‌యాదవ్, శ్రీను ముదిరాజ్, వెంకటేష్, రషీద్, రాజశేఖర్, పోలే రాజు, కాడూరాం తదితరులు ఉన్నారు.

గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఎల్ఆర్ఎస్ స్క్రూటిని ప్రారంభించండి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



సమావేశంలో మాట్లాడుతున్న గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

గద్వాల ఆగష్టు6 ప్రభాతవార్త: ఎల్.ఆర్.ఎస్ (ల్యాండ్ రెగ్యుల రైజేషన్ స్కీమ్) దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధించిన అధికారులకు ఆదేశిం చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఎల్.ఆర్. ఎస్ దరఖాస్తుల పై సంబంధించిన అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కల ెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ కింద మున్సి పాలిటీ , గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తుల మొత్తం సంఖ్య, ఏర్పాటు చేసిన బృందాల సంఖ్య, వాటి విభజన విధానం, అవసరమైన సిబ్బంది సంఖ్య, దర ఖాస్తులను ఎలా వర్గీకరించారో అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామానికి , మున్సి పాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన బృందా లకు సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (సీజీజీ) ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వ డం జరుగుతుందని అన్నారు. ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకా లంలో చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ ఆన్లైన్‌లో దరఖాస్తుల పరిశీలన కోసం అధికారులకు లాగిన్ ఐడీల ను అందిస్తారని వివరించారు.ఎల్.ఆర్.ఎస్ కింత ఉన్న దరఖాస్తుల ను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆ దిశగా అధికా రులు పని చేయాలని ఆదేశించారు. అనంతరం స్వచ్ఛదనం,పచ్చదనం కార్య క్రమాలో చేపడుతున్న వివరాలను మున్సిపల్ వారీగా అడిగి తెలు సుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, జడ్పీ సీఈఓ కాంతమ్మ, ఎ.ఓ వీరభద్రప్ప, ఇరిగేషన్ ఈ.ఈ. శ్రీని వాస్,జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, మున్సిపల్ కమిష నర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల అభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్న ఎమ్మెల్యే

గుడిపల్లి ప్రధాన కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 6 ప్రభాతవార్త: పోలికెపహాడ్ గ్రామం అల్లి పూర్ నుంచి మోటర్ సైకిల్ పై కెనాల్ వెంట గుడిపల్లి ప్రధాన కాలువ గేట్ల వరకు పర్యటించారు. సీజన్ మొదట్లోనే నీటి సమస్య రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గుడి పల్లి రిజర్వాయర్ వద్ద గేటును తెరిపించి దిగువకు అధిక నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే అన్నదాతల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మంగళ వారం కల్వకుర్తి ఎత్తిపోతల ప్రధాన కాలువపై పర్యటించి సమస్య లను గుర్తించారూ సాగునీరు అందడం లేదని అన్నదాతల విజ్ఞప్తి మేరకు ఆయన కాలువపై ఉన్న రెగ్యులేటర్లను, పంటకాలను పరిశీ లిస్తూ వాటిని బాగు చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గుడిపల్లి వద్ద ఉన్న ప్రధాన గేట్ల వద్దనే నీరు తక్కువగా విడుదలవుతుందని గుర్తించినఎమ్మెల్యేఅధికారులను అక్కడికి పిలి పించి గేట్లను ఓపెన్ చేయించి దిగువకు అధిక నీటిని విడుదల చేయించారు. దాదాపు1500 క్యూసెక్కుల నీటిని వదిలినట్లు అధికా రులు పేర్కొన్నారు.ప్రధానంగా ఈ15 రోజులనే అన్నదాతలు ఎక్కు వగా వరినాట్లు ఉంటాయని 15 రోజుల వరకు నీటిని విడుదల చేస్తూనేఉండేటట్లుచూసుకోవాలనిఆయనఅధికారులకు ఆదేశించారు.

వనపర్తి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 500 కోట్ల రూపాయలు కేటాయింపు

వనపర్తి ప్రతినిధి ఆగష్ట6 ప్రభాతవార్త: వనపర్తి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాదాపు 500 కోట్ల రూపా యలను కేటాయించినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని హరిజనవాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు స్టడీ మెటిరీయల్ పంపి ణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి హాజరైన ఆయన ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో పెబ్బేరు, జిల్లా ఘన పురం, మామిడిమాడ, పాఠశాలలతో పాటు హరిజనవాడ పాఠశా లను సైతం దత్తతకు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ పాఠశాలలను ఆరు నెలల్లో పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. నియోజక వర్గంలో పాఠశాలల అభివృద్ధికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధ్వనభ్యసించిన వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం దాదాపు 500 కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి పరచనున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను పూర్తిగా పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంగన్వాడీ కేంద్రాలలో 3వ తరగతి వరకు చదువుకునేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నా యని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో విద్య వైద్యం నీటిపారుదల పై ప్రత్యేక దృష్టి సారించమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక కౌన్సి లర్లు పాఠశాలల ఉపాధ్యాయులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మొక్కలు నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే

వెల్దండ, ఆగస్టు06 ప్రభాతవార్త: సీజనల్ వ్యాధులపై అప్ర మత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం నిర్వ హించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివిధ రకాల మొక్కలు నాటి నీరు పోశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని పిలుపునిచ్చారు. జీవకోటికి ప్రాణవాయువు అందించే మొక్కల ను నాటి పెంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛదనం-పచ్చదనంతో ప్రతి ఒక్కరు ఆరోగ్యం గా ఉంటారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, ప్రిన్సిపాల్ పుష్పలత, వైస్ ప్రిన్సి పాల్ రాధకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, నాయకులు మట్ట వెంకటయ్యగౌడ్, పర్వత్‌రెడ్డి, రషీద్, శ్రీను ముదిరాజ్, రాజశేఖర్ పోలే రాజు, కాడూరం ఉన్నారు.

ప్రతి మండలానికి ఎడ్యుకేషన్ హబ్

● ధరణి ఫిర్యాదులను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి ● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 6 ప్రభాతవార్త: వనపర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ స్థలం గుర్తించి నివేదిక ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో తహశీల్దార్‌లతో ఎడ్యుకేషన్ హబ్ కొరకు స్థల గుర్తింపు, ధరణి పెండింగ్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల్లో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు ఒక్కో మండలంలో 25 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి అప్పగించాల్సిందిగ ఆదేశాలు వచ్చాయ న్నారు. అందువల్ల అన్ని మండలాల పరిధిలో ప్రభుత్వ భూములు గుర్తించి నివేదిక ఇవ్వాలన్నారు. ఎడ్యుకేషన్ హబ్ నిర్మించేందుకు అనువైన స్థలం ఉండాలని తెలిపారు. మండలంలో ఏ గ్రామంలో ఎంత విస్తీర్ణంలో ప్రభుత్వ భూమి ఉంది అది ఏ శాఖకు సంబంది ంచి భూమి ఉంది అనే పూర్తి వివరాలతో ల్యాండ్ బ్యాంక్ రికార్డు ఉండాలని తహశీల్దార్లను ఆదేశించారు. అనంతరం ధరణి పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు. వచ్చే వారం పదిహేను రోజుల్లో ధరణి ఫిర్యాదులు అన్ని పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆమోదించడమా, తిర స్కరించడమా జరగలన్నారు. ఈ దరఖాస్తును గుడ్డిగా ఆమోదిం చడం లేదా తిరస్కరించడం జరగొద్దు అని ఆదేశించారు. తిరస్క రిస్తే సరైన కారణాలు చూపిస్తూ తిరస్కరించాలని సూచించారు. కలెక్టర్ లాగిన్‌కు వచ్చిన ధరణి ఫిర్యాదులు వాటి లోటు పాట్లు పై కంప్యూటర్ ద్వారా అవగాహన కల్పించారు. దరఖాస్తులను అధ్య యనం చేసి క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ధారణ చేసుకున్నాకే తదు పరి చర్యలు తీసుకోవాలని సూచించారు.

కేంద్ర ఆహార సంస్థకు సియంఆర్ రైస్ ఇవ్వని రైస్ మిల్లులపై చర్యలు తీసుకొండి : ప్రభుత్వం నుండి వరి ధాన్యం తీసుకొని మిల్లింగ్ చేసి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు కనీసం ఒక్క ఏ.సి.కే బియ్యం అప్పగించని రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. ఫారం-1 నోటీసులు జారీ చేసినప్పటికి రైస్ మిల్లర్ల నుండి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదని తెలిపారు. అందువల్ల రెవెన్యూ రికవరి యాక్టు ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎవరిని ఉపేక్షించేది లేదని రేపటి నుండి చర్యలు మొదలు పెట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి,సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికి సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్‌తోనే పేదల అభ్యున్నతి సాధ్యం
- నవాబ్‌పేటలో కళ్యాణలక్ష్మి, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- ప్రొ॥ జయంకర్‌కు ఘనంగా నివాళి

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 06 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేదల సంక్షేమం అభ్యున్నతి సాధ్యపడుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి అన్నారు. నవాబ్‌పేట తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రొ॥ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ నెల తొమ్మిది వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని కోరారు.

నిబంధనలు ప్రకారం ఎఫ్‌సిఐకి ధాన్యం అప్పగించాలి : జిల్లా కలెక్టర్

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి ఆగష్టు 6 ప్రభాతవార్త: అగ్రిమెంట్ చేసుకొని వరి తీసుకున్న రైస్ మిల్లర్లు నిబంధనల ప్రకారం ఎఫ్.సి.ఐ కి ధాన్యం అప్పగించాల్సిందే అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం సాయంత్రం ఐ.డి.ఓ.సి సమావేశ మందిరంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులతో సి.యం.ఆర్ రైస్ అప్పగింత పై సమీక్ష నిర్వహించారు. జిల్లా నుండి రోజుకు 56 ఏ.సి.కే ల ధాన్యం అప్పగించాల్సి ఉండగా కేవలం 6,7 ఏ.సి.కే ల ధాన్యం మాత్రమే వెళుతుందని అన్నారు. రేపటి నుండి బియ్యం ఇవ్వని రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని మిల్లర్లకు తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, డి.యం సివిల్ సప్లై షేక్ ఇర్ఫాన్, రైస్ మిల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మన్యంకొండ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ సందర్శన

తాగునీటిని పరీక్షించిన కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 06 ప్రభాతవార్త: స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రెండోరోజు మహబూబ్‌నగర్ మండలం మన్యంకొండలోని మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. 70 ఎంఎల్‌డి మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా సురక్షిత త్రాగునీరు సరఫరా, త్రాగునీరు టెస్టింగ్ ల్యాబ్ ద్వారా త్రాగునీరు పరీక్షించి పరిశీలించారు. మిషన్ భగీరథ ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా మహబూబ్‌నగర్ జిల్లాలో78 ఆవాసాలకు,నారాయణపేట జిల్లాలోని 187 ఆవాసాలకు త్రాగునీరుసరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు.ఈ సంద ర్భంగా కలెక్టర్ మొక్కను నాటి నీరు పోశారు. కలెక్టర్ వెంట మిషన్ భగీరథ ఎస్ఈజగన్‌మోహన్,ఈఈ ఇంట్రాపుల్లారెడ్డి, ఈఈ గ్రిడ్ వెంకటొరెడ్డి ఉన్నారు.

మన్యంకొండ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కలెక్టర్ విజయేంద్ర బోయి ప్రత్యేక పూజలు

దేవరకద్ర, ఆగస్టు 06 ప్రభాతవార్త: మహ బూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మంగళవారం మన్యంకొండలో దేవాలయంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కలెక్టర్ ఆలయ విశిష్ట తను తెలుసుకున్నారు. వంశపా రంపర్య ధర్మ కర్త అళహరి మధుసూదన్‌కుమార్ కార్య నిర్వ హణాధికారి శ్రీనివాసరాజు కలెక్టర్‌కు ఆహ్వానం పలికి ఆలయ విశిష్ట తను తెలిపారు. అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రంతో కలెక్టర్‌ను సన్మానించారు.

భూత్పూర్‌లో స్వచ్ఛదనం..పచ్చదనం



భూత్పూర్,ఆగష్ట 6,ప్రభాతవార్త: జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మంగళవారం భూత్పూర్ పట్టణంలోని ఏడో వార్డు అమి స్తాపూర్‌లో నిర్వహించిన స్వచ్ఛదనం.. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన అమిస్తాపూర్ లోని పలువార్డులలో పర్యటించిన అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 5నుంచి 9వ తేది వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసు కున్న స్వచ్ఛదనం..పచ్చదనం కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి,వార్డు ఆఫీసర్ రమేష ్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు లిక్కి విజయ్ గౌడ్,శివరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

వెల్దండ, ఆగస్టు 06 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన రాము బేకరి నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రాము ఇటీవల కారు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. వెల్దండ మండల సైనిక సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు ఎం.చంద్ర శేఖర్‌గౌడ్ ఆ